# అగ్రిగోల్డ్ బాండ్ల పరిశీలనకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు

**విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే:** అగ్రిగోల్డ్ డిపాజిటర్లు, లబ్ధిదారులు, ఏజెంట్లకు న్యాయం అందించే లక్ష్యంతో అగ్రిగోల్డ్ బాండ్లు, సంబంధిత పత్రాల పరిశీలన, నమోదుకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 9 నుంచి 17 వరకు విజయవాడలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం సమీపంలోని సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. 9, 10 తేదీల్లో రెడ్డిగూడెం మండలం, 12, 13 తేదీల్లో ఎ.కొండూరు మండలం, 14, 15 తేదీల్లో గంపలగూడెం మండలం, 16, 17 తేదీల్లో జి కొండూరు మండలం వాసులు మాత్రమే బాండ్లను తీసుకురావాలి. మిగిలిన మండలాల వారికి త్వరలో తేదీలను వెల్లడిస్తారు. ఒరిజనల్ బాండ్లను పరిశీలన కోసం తప్పనిసరిగా తీసుకురావాలి. వాటి కలర్ జిరాక్స్ ప్రతులపై స్వీయ సంతకం చేసి బృంద సభ్యులకు అందించి రశీదు తీసుకోవాలి.

### ముఖ్యమైన సూచనలు

ఒరిజనల్ బాండ్లను పరిశీలన కోసం మాత్రమే చూపించాలి. వాటిని అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదు. సమర్పించే కలర్ జిరాక్స్ ప్రతులపై సంబంధిత డిపాజిటర్/నామిని/ చట్టబద్ధ వారసుడు సంతకం చేయాలి. బ్యాంకు ఖాతా పేరు, సంఖ్య, ఐఎఫ్ఎస్సీ కోడ్ స్పష్టంగా కనిపించేలా పత్రాలు సమర్పించాలి. సంబంధిత బ్యాంకు ఖాతాకు మొబైల్ నంబరు అనుసంధానమై ఉండాలి.

➤ డిపాజిట్‌దారుడు జీవించి ఉంటే ఒరిజనల్ బాండు, కలర్ జిరాక్స్, ఆధార్ గుర్తింపు కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం మొదటి పేజీ, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, మొబైల్ నంబరు, ఏజెంట్ వివరాలు (తెలిసి ఉంటే) తీసుకురావాలి.

➤ డిపాజిట్‌దారుడు మరణించి నామినీ ఉంటే.. . పై పత్రాలతోపాటు డిపాజిట్‌దారుడి మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ గుర్తింపు పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం(రేషన్‌కార్డు), ఏజెంట్ ఆధార్, మొబైల్ నంబరు, నామినీ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి.

➤ డిపాజిట్‌దారుడు, నామినీ ఇద్దరూ మరణించి ఉంటే... ఇద్దరి మరణ ధ్రువీకరణ పత్రాలు, చట్టబద్ధ వారసుడి ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, కుటుంబసభ్యుల, చట్టబద్ధ వారసత్వ ధ్రువీకరణపత్రం, బ్యాంకు పాస్‌బుక్, ఫొటో సమర్పించాలి.

➤ డిపాజిట్‌దారుడు హాజరు కాలేని పరిస్థితిలో... డిపాజిటర్ పత్రాలతోపాటు కుటుంబ సభ్యుడి గుర్తింపు పత్రం, కుటుంబ సంబంధాన్ని నిర్ధారించే పత్రం, ఒరిజనల్ బాండ్ జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం, ఏజెంట్ ఆధార్, పాన్‌తోపాటు డిపాజిటర్ ఇచ్చిన అధికారిక లేఖను సమర్పించాలి.

➤ ఏజెంట్లు బాండ్లు సమర్పిస్తే...ఒరిజనల్ బాండ్ల జిరాక్స్, బార్ గుర్తింపు నంబరు, ఏజెంట్ ఆధార్, పాన్, బ్యాంకు పాస్‌బుక్, ఫొటో, మొబైల్ నంబరు, ఏజెంట్ కోడ్ వివరాలు అందించాలి. కమిషనరేట్‌లోని 20 మండలాల్లో ఆఖరి బాండు వివరాలు తీసుకునే వరకు ఈ ప్రక్రియ నిర్వహిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# మెయిల్ హ్యాక్ చేసి..బ్యాంకు ఖాతా వివరాలు మార్చి...

## చరవాణి పంపిణీదారుడికి రూ.1.49 కోట్లకు టోకరా

**విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే:** మెయిల్‌ను హ్యాక్ చేసి ఒక వ్యాపార సంస్థకు తప్పుడు బ్యాంకు ఖాతా వివరాలు పంపి వారి నుంచి మూడు విడతల్లో రూ.1.49 కోట్లు కొట్టేసిన వైనం ఇది. ఆలస్యంగా గుర్తించిన చరవాణి పంపిణీదారుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయవాడ గవర్నర్‌పేటకు చెందిన రామదయాల్ తన సోదరుడు రత్న శ్రీనివాస్‌తో కలిసి సారథి ఏజెన్సీస్ నడుపుతున్నారు. దాని ద్వారా పలు కంపెనీల ఉత్పత్తులను పంపిణీ చేస్తుంటారు. వీరి సంస్థకు కోటక్ మహీంద్రా బ్యాంకు ఖాతా మాత్రమే ఉంది. వీరు 2018 నుంచి రెడ్‌మీ మొబైల్ ఫోన్లను వివిధ వ్యాపార సంస్థలకు అమ్మేవారు. 2026 జనవరి నుంచి 'సత్యా ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు క్రెడిట్ ప్రాతిపదికన మొబైల్స్ సరఫరా చేసి 21 రోజుల్లో బిల్లులు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఏడాది జూన్ 19 వరకు చెల్లింపులు సక్రమంగా జరిగాయి. ఆ తరువాత నుంచి చెల్లింపులు నిలిచిపోవడంతో వారికి ఈ మెయిల్ ద్వారా బకాయిలు చెల్లించాలంటూ విజ్ఞప్తి చేశారు.

**మాటల్లో వెల్లడి..** ఈ ఏడాది ఆగస్టు 17న సత్యా ఏజెన్సీ ప్రతినిధులు తాము డబ్బులు పంపేశామని చెప్పారు. సారథి ఏజెన్సీస్ నుంచి వచ్చిన రిక్వెస్ట్ మెయిల్ ప్రకారం వారు చెప్పిన హెచ్‌డీఎఫ్‌సీ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఖాతాలకు మూడు విడతల్లో రూ.1.49 కోట్లు చెల్లించామనడంతో ఒక్కసారిగా కంగుతిన్నారు. బ్యాంకు ఖాతాలు మార్చినట్లు తాము ఏ విధమైన మెయిల్స్ పంపలేదని తమకు కోటక్ మహీంద్రా ఖాతా తప్ప వేరే బ్యాంకుల్లో ఖాతాలు లేవని రామదయాల్ స్పష్టం చేశారు. తప్పును గుర్తించిన సత్యా ఏజెన్సీస్ తాము బదిలీ చేసిన రూ.83 లక్షల చెల్లింపులను హోల్డ్ చేయమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశామని ప్రకటించింది. తమ మెయిల్ ఐడీని హ్యాక్ చేసి తప్పుడు సమాచారం పంపిన వారిపై తగు చర్యలు తీసుకుని తమకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలంటూ రామదయాల్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

# సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఉచిత శిక్షణ

**మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే:** జిల్లాలోని అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ సాధికారిత అధికారి రమేష్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 20వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తులను ఎన్టీఆర్ జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ స్టడీ సర్కిల్‌లో అందజేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు కల్పిస్తారన్నారు. గొల్లపూడి బీసీ భవన్‌లో ఉచిత శిక్షణ కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశారన్నారు.

# హెచ్ఐవీ రహిత సమాజానికి కృషి



విజేతలతో ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరణరాజ్, ఏపీడీ భాగ్యలక్ష్మి తదితరులు

**విజయవాడ క్రీడలు, గాంధీనగర్:** హెచ్ఐవీపై యువతతో పాటు ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమ లక్ష్యమని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ(ఏపీ శాక్స్) ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.స్మరణరాజ్ పేర్కొన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించిన 'రాష్ట్ర స్థాయి 5కే రెడ్ రన్-2026'లో స్మరణరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఏపీ శాక్స్ జాయింట్ డైరెక్టర్లతో కలిసి బెలూన్లు ఎగురవేసి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్మరణరాజ్ మాట్లాడుతూ హెచ్ఐవీ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. 28 జిల్లాల నుంచి యువత ఉత్సాహంగా మారథాన్‌లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా స్థాయిలో 5కే మారథాన్ రెడ్ రన్ పోటీలు నిర్వహించామన్నారు. అక్కడ తొలి మూడు స్థానాల్లో నిలిచిన స్త్రీ, పురుషులు ప్రస్తుతం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 5కే మారథాన్ రెడ్ రన్‌లో తలపడ్డారన్నారు. కార్యక్రమంలో ఏపీ శాక్ ఏపీడీ కె.భాగ్యలక్ష్మి, జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ టి.మంజుల, డాక్టర్ శ్రీనివాస్‌వర్మ, డాక్టర్ సుకుమార్, ఎన్టీఆర్ జిల్లా డీఎల్ఏటీ అధికారి డాక్టర్ భానూనాయక్, డీఎస్‌డీవో కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

**బ్రాయిలర్ ధరలు** (కిలో /కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -145 రిటైల్ ధర 172 చికెన్ విత్ స్కిన్ - 267 చికెన్ స్కిన్‌లెస్ - 301.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, 166, 177 చికెన్ విత్ స్కిన్ - 300 చికెన్ స్కిన్‌లెస్ - 310.


# స్థానిక సంస్థల ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్రపునేఠ గురువారం వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హాజరై జిల్లాలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాలు, ఎన్నికల సామగ్రిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు వివరించారు. వీసీలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీపీవో టి.సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 'జలరవాణా ప్రాజెక్టు ఆచరణ సాధ్యం కాదు'

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాల నుంచి మచిలీపట్నం పోర్టు వరకు పీపీపీ విధానంలో రూ.1700 కోట్లతో తలపెట్టిన జల రవాణా ప్రాజెక్టు ఆచరణ సాధ్యం కాదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. కేరళం రాష్ట్రం మినహా ఇతర ఏ రాష్ట్రం జలరవాణాకు అనుకూలం కాదని చెప్పారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం దీనిపై సంబంధిత అధికారులతో చర్చిస్తే బాగుండేదన్నారు. 2014లో కృష్ణానదిపై వైకుంఠపురం వద్ద బ్యారేజీకి టెండర్లు పిలిచి పనులు కూడా మొదలు పెట్టారని, ఈలోపు గోదావరిపై బనకచర్ల అంటూ తెరపైకి తెచ్చారని గుర్తు చేశారు. ఆ ప్రాంతంతో కేఎల్‌రావు నిర్మించిన అనేక ఎత్తిపోతల పథకాలు మూతపడి ఉంటే అవి ముఖ్యమంత్రి దృష్టికి రాకపోవడం విచారకరమని చెప్పారు. సామాజికవేత్త కె.వసుంధర మాట్లాడుతూ రూ.1.23 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలో ఇస్తూ తిరిగి ప్రజల నుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం సరికాదన్నారు. పెట్రో కెమికల్ ప్రాజెక్టును మచిలీపట్నంలోనే ఏర్పాటు చేయాలని సహజవనరుల పరిరక్షణ వేదిక కన్వీనర్ మహదేవ్ కోరారు.

# దసరా ఉత్సవాలకు ఆహ్వానం



ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను ఆహ్వానిస్తున్న ఎంపీలు



హోంమంత్రి అమిత్‌షాకు ఆహ్వానపత్రం అందజేస్తూ..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి..

**ఈనాడు, దిల్లీ, పటమట, న్యూస్‌టుడే:** విజయవాడ దసరా ఉత్సవాలకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా పలువురు కేంద్ర మంత్రులకు తెదేపా ఎంపీలు ఆహ్వానం పలికారు. గురువారం ఇక్కడ ఎంపీలు కేశినేని శివనాథ్ రాష్ట్రపతి ద్రౌపదీముర్మును కలిసి ఆహ్వాన పత్రం అందించి ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వ వైభవానికి చిహ్నంగా నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఎంపీ భరత్‌లతో కలిసి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలను కలిసిన సమయంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్‌బాబులు వారిద్దరికీ ఆహ్వానపత్రం అందించి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాలుపంచుకోవాలని విన్నవించారు. ఆ తర్వాత కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్‌గోయల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకూ ఆహ్వానాలు పలికారు. దసరా ఉత్సవ ప్రతినిధులు బిహార్, మధ్యప్రదేశ్‌లకు వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులు సమ్రాట్‌చౌదరి, మోహన్‌యాదవ్‌లనూ ఆహ్వానించారు.

# 38 క్షయ రహిత పంచాయతీల గుర్తింపు



ధ్రువీకరణ పత్రాలు పొందిన సీహెచ్‌వోలతో కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలో 38 క్షయ రహిత పంచాయతీలను గుర్తించినట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఈక్రమంలో ఆయా పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులకు (సీహెచ్‌వోలకు) కలెక్టరేట్‌లో గురువారం ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ అందజేశారు. దేశ వ్యాప్తంగా క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ (జోష్) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. క్షయ రహిత సమాజ నిర్మాణానికి సమష్టి కృషి అవసరమన్నారు. అన్ని పంచాయతీలను క్షయ రహితంగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది, యువత, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా క్షయ నివారణ అధికారులు టి.రమేష్, బి.భానునాయక్, జిల్లా యువజన అధికారి ప్రదీప్, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ ధీరజ్, మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, జాతీయ క్షయ నివారణ కార్యక్రమం (ఎన్టీఈపీ) సిబ్బంది పాల్గొన్నారు.


**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1.**

సీల్డు టెండరు, ఇ-టెండరు ప్రకటన (షార్ట్ టెండరు) ఆర్.సి.నెం.C1/2971/2026, తేది:08-10-2026

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు కొండపైన, కొండదిగువన మరియు దుర్గాఘాట్ వద్ద దేవస్థానము వారిచే నిర్వహించు క్లోక్ రూమ్ ల యందు మరియు చెప్పులస్టాండ్ ల యందు సహాయకులుగా పనిచేయుటకు గాను అవసరమైన 27 మంది పనివార్లను (మ్యాన్ పవర్) సప్లయి చేయు లైసెన్సు హక్కును అప్పగించిన తేది నుండి ఒక సంవత్సర కాలపరిమితికి జారీ చేయుటకుగాను తేది:17-10-2026న దేవస్థానమునకు చెందిన శ్రీ మాడపాటి సత్రం, రాజకుమారి థియేటర్ ఎదురుగా, విజయవాడ -01 గ్రౌండ్ ఫ్లోర్ నందు ఉదయం గం. 10-00 ల నుండి సీల్డు టెండరు, ఇ-టెండరు నిర్వహించబడును. ఆసక్తి గల వారు ప్రథమ ధరావత్తు రూ.3,00,000/- లు చెల్లించి పాల్గొనవచ్చును. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. ఫోన్ నెం: 8639566800, 8019622535.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

శ్రీ బొర్రా రాధాకృష్ణ, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి


# ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు ఉత్తర్వులు

**నందిగామ, న్యూస్‌టుడే:** నందిగామ వద్ద విజయవాడ-హైదరాబాద్ బైపాస్ జాతీయ రహదారి విస్తరణకు భూముల సేకరణ సమయంలో అక్రమాలకు పాల్పడిన అప్పటి తహసీల్దార్ చంద్రశేఖర్, మరో ఐదుగురు రెవెన్యూ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021 సంవత్సరంలో రహదారి విస్తరణకు అవసరమైన భూముల సేకరణకు మార్కెట్ విలువ నిర్ణయించే విషయంలో అక్రమాలు జరిగాయి. దీనికి సంబంధించి 30-01-2021లో రెవెన్యూ అధికారులు భూముల విలువ ప్రకారం అవార్డు ప్రకటించారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో విచారణ చేశారు. నందిగామలో ఆర్.ఎస్ నం: 430-1బి1లో తదితర భూముల మార్కెట్ విలువ నిర్ణయం సమయంలో అక్రమాలకు పాల్పడ్డారు. దీనికి బాధ్యులైన అప్పటి నందిగామ తహసీల్దారు.. ప్రస్తుతం అల్లూరు సీతారామరాజు జిల్లా చింతూరులోని ఐటీడీఏ పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రశేఖర్, అప్పటి డిప్యూటీ తహసీల్దారు, ప్రస్తుత జి.కొండూరు తహసీల్దారు డి.రిబ్కారాణి, నందిగామ వీఆర్వో వై.శ్రీలక్ష్మి, పెనుగంచిప్రోలు వీఆర్వో కె.ప్రభాకర్, నందిగామ వీఆర్వో షేక్ ఉద్దండు సాహెబ్, ప్రస్తుత పెనుగంచిప్రోలు ఆర్.ఐ షేక్ అబ్దుల్ హలీమ్‌లపై సంయుక్తగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై విచారణకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క్రమశిక్షణా అథారిటీగా వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.


**శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం, అన్నవరం, కాకినాడ జిల్లా**

ఆర్.సి.నెం. సియస్1/93614/26, తేది.7-10-2026

**ఇ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డు టెండరు - షార్టు టెండరు ప్రకటన**

శ్రీ స్వామివారి దేవస్థానమునందు వ్రతములనందు వినియోగించు ఇత్తడి పళ్ళెములు మరియు రాగి సామాగ్రి, వ్రత చాపలు (Pooja Mats) మరియు శ్రీ స్వామి వారి ప్రసాదము తయారీ, అన్న ప్రసాదము విభాగమునందు వినియోగించు అల్యూమినియం & స్టీల్ సామాగ్రి సరఫరా కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్/ సీల్డ్ టెండరు నిర్వహించబడుచున్నవి. మరియు శానిటరీ విభాగమునకు అవసరమైన శానిటరీ మెటీరియల్ సరఫరా కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్‌నందు టెండర్లు నిర్వహించబడుచున్నవి. ఆసక్తి గలవారు బిడ్ డౌన్లోడ్ కొరకు **https://tender.apeprocurement.gov.in** లో Endowment Department నందు చూసుకోగలరు. సీల్డ్ టెండర్ షెడ్యూల్ కొరకు ది.15-10-2026వ తేదీలోపు కార్యాలయపు పనివేళల్లో సంప్రదించవచ్చును. ఇతర వివరములకు ఫోన్ నెంబర్లు 6301092359, 8519813124నందు సంప్రదించగలరు.

**కార్యనిర్వహణాధికారి**


# బెడిసికొట్టిన బాలిక కిడ్నాప్

## రైల్వే పోలీసుల అదుపులో నిందితుడు

**విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే:** బాలిక కిడ్నాప్ వ్యవహారం బెడిసికొట్టింది. ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ఇంటి నుంచి తీసుకొస్తుండగా నిందితుడు రైల్వే పోలీసులకు చిక్కాడు. బెంగళూరుకు చెందిన ఓ మైనర్ బాలిక(17) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. తండ్రి బంగారం వ్యాపారి. నిందితుడు టైలరింగ్ చేస్తుంటాడు. అతనిపై గంజాయి కేసులున్నాయి. బెంగళూరు నేషనల్ పార్క్ ప్రాంతానికి చెందిన ఆర్.ప్రకాష్(21) జులాయిగా తిరుగుతుంటాడు. బాలిక కుటుంబం ఆర్థికంగా మంచి స్థాయిలో ఉండడంతో ప్రకాష్ కన్ను మైనర్‌పై పడింది. కళాశాలకు వెళ్లి వచ్చే సమయంలో ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. చనిపోతానంటూ మాయమాటలు చెప్పి లోబరుచుకున్నాడు. ఈ నెల 4వ తేదీన అమ్మాయిని కిడ్నాప్ చేసి బెంగళూరులోని వివిధ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు తిప్పాడు. బాలిక తల్లిదండ్రులు 5న బెంగళూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారు. 7వ తేదీన బెంగళూరు నుంచి ఇద్దరూ రైల్లో విజయవాడకు ప్రయాణమయ్యారు. బాలిక కిడ్నాప్ వ్యవహారాన్ని అక్కడి పోలీసులు విజయవాడ జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన జీఆర్పీ సీఐ జె.వి.రమణ, మహిళా పోలీసు సిబ్బంది బెంగళూరువైపు నుంచి వచ్చే అన్ని రైళ్లను జల్లెడపట్టారు. గురువారం విజయవాడ రైల్వేస్టేషన్‌లో దిగి ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్ ఆవరణలోని సర్క్యులేటింగ్ ఏరియాలో తచ్చాడుతుండగా పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బాలికను ఛైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచగా వారు బాలల సంరక్షణ హోమ్‌కు తరలించారు. విజయవాడ జీఆర్పీ పోలీసులు బాలిక తల్లిదండ్రులు, బెంగళూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.


**ప్రకటన**

మా క్లయింట్ ఆంధ్ర ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్ కంపెనీ వారి యొక్క డైరెక్టర్ సంజాయిషి పొంది తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ దాఖల ఆస్తిని మా క్లయింట్ కంపెనీ 03-02-1940 వ తేదీన 259/1940 గా రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు ద్వారా క్రయము పొంది కంపెనీ సర్వ హక్కులతో అనుభవించుచున్నది.

పై తెలిపిన 03-02-1940 వ తేదీ గల డాక్యుమెంటును నా క్లయింట్ కంపెనీ యొక్క ఉద్యోగి 1-10-2026న ఫోటోస్టాట్ తీయించుకునటకు తీసుకువెళ్ళి సదరు దస్తావేజు బ్యాగ్ లో పెట్టుకుని స్కూటర్ మీద వచ్చు సమయంలో గవర్నర్ పేట అప్సర టాకీస్ వద్ద సదరు బ్యాగు పోయినదని గుర్తించినాడు. ఎంత ప్రయత్నించినను సదరు బ్యాగు మరియు ఒరిజినల్ దస్తావేజు దొరికియుండలేదు.

షెడ్యూల్ ఆస్తి పై మా క్లయింట్ కంపెనీ డైరెక్టర్ల యొక్క అనుమతి లేకుండా ఎవరయినను ఏమయినా అన్యాక్రాంతములు చేసినయెడల అట్టి అన్యాక్రాంతములు మా క్లయింట్ ను బైండ్ చేయజాలవు మరియు చట్టప్రకారం చెల్లనేరవు.

**షెడ్యూల్:** ఎన్టీ.ఆర్. జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రార్ వారి ఇలాకా రామవరప్పాడు గ్రామంలో గల ఆర్.యస్. నెం.129/1 మరియు 129/2 లో య.3.52 సెంట్లకు హద్దులు:

తూర్పు : కరణం శ్రీనివాసరావు గారు భూమి ; దక్షణం : చాగంటి శ్రీరాములు ; పడమర : గుణదల డొంక ; ఉత్తరం : రోడ్డు పై హద్దుల మధ్య య.3.52 సెంట్లు.

**డి. పి. రామకృష్ణ, న్యాయవాది**

అడ్రసు: డోర్ నెం: #59-5-2, 4 వ లైన్, అశోక్ నగర్, ఐ.టి.ఐ. బస్ స్టాప్ లేన్, విజయవాడ -10. సెల్ : 9849082858.



**91.9FM Vijayawada** 91.9 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 - రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 - రా. 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 12 - తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297


# రెన్యువల్ చేసుకోని మద్యం దుకాణాలకు లాటరీ

## ➤ 6 దరఖాస్తులు చేసిన వ్యక్తికి 5 దక్కిన వైనం

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే:** ఎన్టీఆర్ జిల్లాలో రెన్యువల్ చేసుకోని 16 మద్యం దుకాణాలకు కలెక్టరేట్‌లో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ లాటరీ తీశారు. జిల్లాలో మొత్తం 18 దుకాణాలు రెన్యువల్ చేసుకోలేదు. వీటికి దరఖాస్తులు కోరగా.. కేవలం 16 దుకాణాలకు మాత్రమే వచ్చాయి. వీటిలో విజయవాడ నగర పాలకసంస్థ పరిధిలో 12 దుకాణాలు, విజయవాడ రూరల్ మండలంలో 1, ఇబ్రహీంపట్నం మండలంలో 1, జి.కొండూరు మండలంలో 2 దుకాణాలు ఉన్నాయి. వీటికి మాత్రమే కలెక్టర్ లాటరీ తీశారు. అయితే వీటిలో 7 దుకాణాలకు ఒక్కొక్కరే దరఖాస్తు చేసుకోగా వారికే కేటాయించారు.

**9 దుకాణాలకు లాటరీ..** వేర్వేరు వ్యక్తులు దరఖాస్తు చేసుకున్న 9 దుకాణాలకు లాటరీ తీశారు. ఈ దుకాణాలకు కలెక్టర్ లాటరీ తీసి పేర్లను ప్రకటించారు. బొంతు రాముడు అనే వ్యక్తి మొత్తం 6 దుకాణాలకు దరఖాస్తు చేసుకోగా లాటరీలో ఆయన ఒక్కరికే 5 దుకాణాలు వచ్చాయి. లాటరీలో దుకాణాలను ఆయనే గెలుచుకుంటుంటే పోటీకి వచ్చిన వ్యాపారులు, లాటరీ ప్రక్రియకు హాజరైన వారు పెద్ద పెట్టున నవ్వారు.

**జి కొండూరు మండలంలో పోటాపోటీ..** జి కొండూరు మండలంలో రెండు దుకాణాలకు పోటా పోటీగా లాటరీ జరిగింది. 61వ నంబరు దుకాణానికి 9 మంది దరఖాస్తు చేసుకోగా, దానికి లాటరీ తీసి బి.రామకృష్ణారావుకు కేటాయించారు. 62వ నంబరు దుకాణానికి మొత్తం 10 మంది పోటీ పడ్డారు. దీనికి లాటరీ తీయగా పరసా నాగలక్ష్మి గెలుచుకున్నారు.

# గ్రావెల్ లారీలను అడ్డుకున్న రైతులు

**జి.కొండూరు :** మునగపాడు శివారు నుంచి గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ లారీలను రైతులు గురువారం అడ్డుకున్నారు. మట్టి రోడ్డుపై అధిక లోడుతో లారీలు తిరగడంతో విపరీతంగా దుమ్ము లేచి పక్కనున్న పొలాలపై పడుతోందని, దీంతో పంట నాణ్యత దెబ్బతిని మార్కెట్లో ధర పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.లక్షల పెట్టుబడి నష్టపోతున్నామని వాపోయారు. మునగపాడు గ్రంధివాని చెరువు సమీపంలో రహదారికి అడ్డంగా పెద్ద చెట్ల దుంగలు వేసి లారీలను నిలిపేశారు. విషయం తెలుసుకున్న గ్రావెల్ నిర్వాహకులు అక్కడికి చేరుకొని దుమ్ము లేవకుండా రోజుకు మూడు సార్లు నీరు చల్లిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి లారీలను వదిలేశారు.


**पंजाब नैशनल बैंक పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఎస్ఎఎంబి, చెన్నై, 4వ అంతస్తు, పిఎన్‌బి టవర్స్, 46-49/నెం.46-49, రోయపేట హైరోడ్, చెన్నై-14. ఫోన్: 28112261-90, మెయిల్: zs8341@pnb.bank.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 9(1)తో చదువబడు రూలు 8(6) నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన.** సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జిచేయబడిన మరియు బ్యాంక్ /సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనత** చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తి, బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిలను సంబంధిత రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు) నుండి రాబట్టుకునేందుకు దిగువనివ్వబడిన పట్టికలో పేర్కొనబడిన తేదిన **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావతు వివరాలు దిగువనివ్వబడిన పట్టికలో సంబంధిత ఆస్తికి ఎదురుగా పేర్కొనబడినవిధంగా ఉన్నవి.

**సెక్యూర్డ్ అసెట్స్ షెడ్యూలు**

| క్ర.సం | శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/గ్యారంటర్ల A/c పేరు మరియు చిరునామా | తనఖాపెట్టబడిన స్థిరాస్తుల వివరము/యజమాని పేరు [అస్తి(అస్తులను) తనఖాపెట్టినవారు] | ఎ) SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండు నోటీసు తేది బి) సదరు తేదీ నాటికి బకాయి మొత్తం సి) SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత ప్రకటన తేది డి) స్వాధీనత స్వభావము లాంఛనప్రాయ/ భౌతిక/సంభావిత ఇ) వ్యాజ్యాల వివరం | ఎ) రిజర్వు ధర బి) ఇఎండి సి) బిడ్ పెంపుదల మొత్తము | ఇ-వేలంలో ఇఎండి సొమ్ము చెల్లించవల్సిన తేది/సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఎన్‌కంబ్రెన్స్‌ల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | BO: SAMB, చెన్నై. 1) మెసర్స్ రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్. ఎ) ఆర్ఎస్ నం.63/13, 63/14, 63/15, 63/16, డి.నం.5-110, నేషనల్ హైవే, నం.5, ప్రసాదంపాడు (గ్రామం), విజయవాడ-521108 మరియు బి) ఇ.నెం. 40-15-8/2, నందమూరివారి వీధి, బృందావన్ కాలని, విజయవాడ-520010. 2) మాగంటి సుబ్రమణ్యం (మరణించారు) వారి చట్టబద్ధవారసులు మాగంటి శారదాదేవి మరియు ఇతరులు, 3) మాగంటి చంద్రమౌళి, 4) మాగంటి వేణుగోపాల్, 5) మాగంటి వెంకట శ్రీనివాస్, 6) మాగంటి మధుసూదనశర్మ, 2 నుంచి 6 వరకు గల వారి చిరునామా: ఇ.నెం.40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్‌కాలని, విజయవాడ-520010. | కృష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్.నం. 63/13, 63/14, 63/15, 63/16లోని మొత్తం విస్తీర్ణం 7381 చ.గజాలలో 7381 చ.గజాల స్థలం, రోడ్ వెడల్పు 659.05 చ.గజాలు పోగా మిగిలిన ప్లాటు ఏరియా 6721.95 చ.గజాలలోని ఆర్‌సిసి భవనం గల స్థలం యావత్తు. శ్రీ మాగంటి సుబ్రమణ్యం తండ్రి స్వర్గీయ మాగంటి వెంకటేశ్వర్లు పేరిట గలది. హద్దులు: తూర్పు: సీడ్స్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆస్తి. దక్షిణం: జాతీయ రహదారి. పడమర: 15.00 అడుగుల వెడల్పు పంచాయతి రోడ్డు. ఉత్తరం: బండ్ రైవాస్‌కాలువ. | ఎ) 06.06.2022 బి) 30.09.2026 నాటికి రూ.75,86,96,880.70 ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు సి) లాంఛనప్రాయ స్వాధీనత తేది: 12.08.2022 డి) భౌతిక స్వాధీనత తేది: 07.12.2022 ఇ) డిఆర్‌టి విశాఖపట్నంలో ఎస్ఏ 194/2026 | రూ. 52,50,00,000/- రూ.5,25,00,000/- రూ.5,00,000/- | 26.10.2026న సా.5.00 గం.కు లేదా ఆలోగా & 27.10.2026 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.వరకు | అధీకృత అధికారికి తెలిసినంతవరకు ఎట్టి ఎంకంబ్రెన్సులు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు వారు తగు శ్రద్ధ వహించవల్సిందిగా విజ్ఞప్తి. |

**నియమ నిబంధనలు:** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో సూచించబడిన నియమ నిబంధనలు మరియు దిగువ అదనపు నిబంధనలకు లోబడి విక్రయం ఉంటుంది. (1) **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదిక ఆస్తులు విక్రయించబడును. (2) ఇక్కడ పైన తెలిపిన షెడ్యూలులోని హామీగా ఉంచబడిన ఆస్తులు, అధీకృత అధికారి వద్ద గల సమాచారం మేరకు తెలుపబడినవి కానీ, ఈ ప్రకటనలోని ఏవైనా తప్పులు, ప్రకటనలో పొరపాట్లకు లేదా వదిలివేయబడుటకు అధీకృత అధికారి బాధ్యత వహించరు. (3) వెబ్‌సైట్ **https://baanknet.com** వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా, దిగువ సంతకందారుచే **27.10.2026న ఉ.11.00 గం నుండి సా.4.00 గం వరకు** విక్రయం జరుపబడును. (4) విక్రయం యొక్క మరింత వివరమైన నియమనిబంధనలకు దయచేసి **https://baanknet.com & www.pnbindia.in** ను చూడండి.

తేది: 08.10.2026, స్థలం: చెన్నై. సం/- (జి.జయాకర్ రావు) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్‌క్రెడిటార్, కాంటాక్ట్ నెం.98662 70552.

**SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) కింద చట్టబద్ధ విక్రయ ప్రకటన.**



**EENADU eClassifieds**

**FINANCIAL SERVICES**

రిటైర్డ్ పెన్షనర్లకు, Govt. ఉద్యోగస్తులకు మాత్రమే పర్సనల్‌ఫైనాన్స్ 50,000 నుండి 5 లక్షల వరకు సులభ వాయిదా పద్ధతిలో ఇవ్వబడును. JK Fin., 93969 99669

**TO LET**

**COMMERCIAL**

**TOLET** విజయవాడ సూర్యారావుపేట, జగదంబాదారి వీధిలో డా॥ పల్లెం పెద్దేశ్వరరావు హాస్పటల్ దగ్గర 1వ ఫ్లోర్ (1300 చ॥అ॥) కమర్షియల్ /ఆఫీసులకు పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు ✆ 96405 58558

**JOBS**

Staff Required for A Reputed Organization Position: Telecalling Executive- 2 Female Candidates Eligibility: Graduation is Mandatory, Good Computer Knowledge is Required must be fluent in Hindi and Telugu Good Communication skills preferred Contact No: 91548 94266.

**BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)** PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

Wanted Experienced Accountant with good Knowledge of Tally Required for a Industry. Interested Candidates may Apply to dramesh62@gmail.com.

**WANTED MANAGER (Male)** Qlf.: Any Degree / 5Y. Exp. in Pharma C&F **OPERATOR (M/F)** Qlf.: Any Degree, 3y. Exp. in Pharma C&F Salary Basing on Exp./Qlf. GOLLAPUDI: Nearest Location Candidates are preferable. ✆ 77804 00453

Pratham is looking for State Content Training Associate for English. Qlf: B.Ed, Fluency in English & Telugu. 4+ Yrs. Exp. in Teaching/ Training. Work location: Vijayawada, Email: manthena.sruthilaya@pratham.org.

Wanted Male Class Room Incharges and Female Telecallers, Qualification any Degree, Age limit: 25 to 45 years, Salary upto 15000/- Working Location Master Minds College, Vijayawada. Cont: 92487 33359.

Required Office Asst. Must Have Computer Knowledge and 2+ Yr. Exp. Handling Operations Tally Billing & General Office Work. Good Salary. ✆ 98668 26111.

Immediately (@Kanuru, Vijayawada) Wanted (A) Telecallers-8 Nos, Females, Degree. Salary: 15K-17K, ✆ 98881 17777.

నాని(ఆయా): 5నెలల చిన్నపాపను చూసుకుంటూ వంటచేయుటకు అమెరికా (USA)VISA కలిగిన 45-60 సం॥ల మహిళ కావలెను. 8019188715(11am-9pm)

**Job Opportunities with Hinduja Housing Finance** Position : Sales Officer & Branch Sales Manager • 2-3 years of experience required • Qualifications : 12th/Under Graduate • Age - 21 - 35 Years Only • SO Salary: ₹2 LPA - ₹2.75 LPA • BSM Salary: ₹3 LPA - ₹5 LPA Salary will be determined based on experience and performance. Walk-In : 9, 10 & 11 Oct. 10:00 AM–5:00 PM Locations : Vijayawada, Gudiwada Scan QR Code for Branch/Interview Address 9032809999, 9885667159

**SECURITY GUARDS** Wanted Security Guards for Bank at Vijayawada, Khammam, Rajahmundry, Karimnagar. Contact: 99081 20765.

**గమనిక** క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.